నేడు రైతువేదికల వద్ద సంబురాలు జరపాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 17 : రైతుల పంట రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తున్న తరుణంలో నేడు అన్ని మండలాల్లో సంబురాలు నిర్వహించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒకటైన రూ.2 లక్షల రైతు రుణమాఫీలో భాగంగా మొదటి విడుతగా గురువారం రూ.లక్షను సీఎం రేవంత్‌రెడ్డి మాఫీ చేస్తున్నారని ఆయన తెలిపారు. రుణమాఫీ పొందుతున్న రైతులకు ఆయన అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రైతులను అప్పుల ఊబిలో నుంచి బయటపడేసేందుకు పంట రుణాలమాఫీ చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సంబురాల్లో రైతులు పాల్గొనాలి..

బచ్చన్నపేట : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతురుణ మాఫీపై గురువారం రైతువేదికల్లో సంబురాలు నిర్వహిస్తామని మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు విడుతల్లో రుణమాఫీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. తొలి విడుతగా ఈ నెల 18 రూ.లక్ష వరకు సీఎం రేవంత్ రెడ్డి మాఫీ ప్రక్రియ చేస్తారన్నారు. సంబురాల్లో మండలంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేయాలని విద్యాకర్‌రెడ్డి కోరారు.

కేటీఆర్‌ను కలిసిన మనోజ్‌రెడ్డి

కేటీఆర్‌తో మనోజ్‌రెడ్డి

చిల్పూరు, జూలై 17 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ బలోపేతంపై ఆయన చర్చించారు.

బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులు

చిల్పూరు, జూలై 17 : మండలంలోని లింగంపల్లి శివారులో బుధవారం రెండు బైక్‌లు ఢీకొని పలువురు గాయపడ్డారు. ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకా రం.. తరిగొప్పుల మం డలం అబ్దుల్‌నాగారానికి చెందిన కుంభం రమే శ్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లింగంపల్లి నుంచి కొండపూర్‌కు బైక్‌పై వెళ్తున్న వెలిశాల సంపత్ ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఇరువురికి గాయాలవడంతో బాధితులను చికిత్స కోసం దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి

సాయన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముదిరాజ్‌లు

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 17 : పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను మండలంలోని శివునిపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ ఆదేశాల మేరకు ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల యాదగిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. యాదగిరి మాట్లాడుతూ పటేల్, పట్వారీల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించిన సాయన్న బహుజనులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ ఉపాధ్యక్షుడు పిట్టల అనిల్, ప్రధాన కార్యదర్శి శాగ సురేశ్, సహాయ కార్యదర్శి రేగుల రాకేశ్, ప్రచార కార్యదర్శి పిట్టల రాకేశ్, కోశాధికారి బూర్ల రాజశేఖర్, నాయకులు నీల శివలింగం, పిట్టల రమేశ్ పాల్గొన్నారు.

నిరుద్యోగ కళాకారుల జిల్లా సహాయ కార్యదర్శిగా లింగన్న

కొడకండ్ల, జూలై 17 : ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని లక్ష్మక్కపల్లికి చెందిన కళాకారుడు నక్క లింగన్న యాదవ్‌ను ఎన్నుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం జిల్లా అధ్యక్షుడు గుగ్గిల్ల నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నక్క లింగన్న యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడుతానన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

CHANGE OF NAME
I, RAGI VANI (New Name) W/o RAGI SHASHIDHAR and D/o GUGGILLA RAVINDER, previously called GUGGILLA VANI (Old Name), Residing at H.No. 2-7-1352/6/1, Vijaypal Colony, Waddepalli, Hanamkonda, Hanumakonda District. T.S. India and solemnly declare.

వ్యవసాయ భూమి అమ్మబడును



★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323325

OLD AGE HOME
★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

PLOT FOR SALE
★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323326

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

- బీరప్పకు మొక్కులు చెల్లించిన కురుమలు
- జనగామలో వేలాది మందితో బోనాలు
- జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో భక్తుల పూజలు

జనగామలో బీరన్నకు బోనం సమర్పించేందుకు వెళ్తున్న కురుమలు

జనగామ, జూలై 17 (నమస్తే తెలంగాణ) : తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా బండారి దేవుడిని కురుమలు భక్తితో బోనాలు సమర్పించారు. పిల్లా పాపలతో కలిసి వచ్చి మొక్కులు చెల్లించారు. ఆరాధ్య దైవమైన బీరప్ప కామరాతి, అక్క మహంకాళి దేవుళ్లకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. జనగామ పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్ర్తాలు, మొదటి బోనం సమర్పించారు. అనంతరం ఒగ్గు కళాకారుల నృత్యాలు, డోలు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా బోనాలతో బొడ్రాయి దగ్గర నుంచి నెహ్రూ పార్క్ మీదుగా బీరప్ప దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామివార్లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సేవెల్లి సంపత్, జిల్లా అధ్యక్షుడు కంచె రాములు, జనగామ పట్టణ కురుమ సంఘం గౌరవాధ్యక్షుడు మోటె శ్రీశైలం, అధ్యక్షుడు బాల్దె మల్లేశం, కార్యదర్శి జూకంటి శ్రీశైలం, కోశాధికారి కేమిడి ఉపేందర్, కోపా అధ్యక్షుడు కర్రె కృష్ణ, కోశాధికారి యేండ్రు వైకుంఠం, నాయకులు జెట్టా యాదగిరి, దయ్యాలా శ్రీనివాస్, జూకంటి మధు, దేవర ఉపేందర్, కడకంచి మధు, కవిడె శ్రీను, బాల్దె సత్తయ్య, బండ సందీప్, కౌన్సిలర్లు కర్రె శ్రీను, పేర్ని స్వరూప రామాంజనేయులు, జూకంటి లక్ష్మి శ్రీశైలం, జాయ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో తొలి ఏకాదశి సందడి..

తొలి ఏకాదశి వేడుకలను బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వర్షాలు బాగా కురిసి అన్నదాతలు, అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. జిల్లా కేంద్రంలోని ధర్మశాల ఏరియా వాసవీ కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర సీతారామచంద్ర స్వామి ఆలయంలో వాసవీ మాతా శాకంబరీ ఆలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బాణాపురం వేంకటేశ్వర స్వామి ఆలయంలో కలశపూజను ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు నిర్వహించారు. గుండ్లగడ్డ ఉమామహేశ్వర ఆలయం, సాయిబాబా ఆలయం, బతుకమ్మకుంట విజయ దుర్గామాత ఆలయం, బాణాపురం ఆంజనేయస్వామి, సంతోషిమాత, చెన్నకేశవస్వామి ఆలయంలో, రామలింగేశ్వరస్వామి, అమ్మబావి ఉప్పలమ్మ, యశ్వంతాపూర్ ఎల్లమ్మ ఆలయాల్లో పూజలు చేశారు.

మహాదేవస్వామి ఆలయంలో పూజలు

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయాన్ని భక్తులు ద ర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కోరి న కోర్కెలు తీర్చాలని స్వామివారిని వేడుకుని ఆశీస్సులు తీసుకున్నారు. మరోవైపు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస్‌శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కూరెల్లి ఉపేందర్, కోళ్ల రవిగౌడ్, చింతకింది పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండల కేంద్రంలోని చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. లోక కల్యాణార్థం అర్చకులు మహాన్యాస పూర్వక ఏకాదశి, రుద్రాభిషేకం నిర్వహించారు. వల్మిడిలోని సీతా రామచంద్రస్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వా రిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్‌కుమార్, మత్తగజం నాగరాజు, సునీల్, సిబ్బంది ముంజ రాములు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని ఆయా గ్రామాల్లో తొలి ఏకాదశి, మొహర్రం వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వైష్ణవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు కూనూరు, జఫర్‌గఢ్, తమ్మడపల్లి(జీ) తదితర గ్రామాల్లో ముస్లింలు పీరీలతో ఊరేగింపు నిర్వహించి చెరువుల వద్ద నిమజ్జనం చేశారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు చిన్నపెండ్యాల, మల్కాపూర్, నష్కల్, వంగాలపల్లి, ఫతేపూర్ గ్రామాల్లోని ఆలయాల్లో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చిల్పూరులో భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదం అందజేసినట్లు ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, దేవస్థానం మాజీ డైరెక్టర్ సంగోజు మోహన్‌చారి-శంకర లక్ష్మీ దంపతులు, పెద్ది ప్రవీణ్‌కుమార్-దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, కృష్ణ, మహేశ్, రాజశేఖర్, విశాల్ పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో..

స్టేషన్ ఘన్‌పూర్ : తాటికొండ గ్రామంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో తొలి ఏకదశిని పురస్కరించుకుని అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ రాజేశ్వర్, కనుకయ్య, రవి, బుచ్చయ్య, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : తాటికొండలో పూజలు చేస్తున్న భక్తులు

చిల్పూరులో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

రఘునాథపల్లిలో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

పాలకుర్తిలోని సోమేశ్వరాలయంలో భక్తులు

జనగామలో బోనాలతో వెళ్తున్న కురుమలు

భక్తిశ్రద్ధలతో మొహర్రం

- జిల్లా వ్యాప్తంగా పీరీల ఊరేగింపు
- హిందూ, ముస్లింలు కలిసి వేడుకలు
- పలుచోట్ల పగటి వేషధారణలతో ఆకట్టుకున్న భక్తులు

పాలకుర్తి, జూలై 17: మొహర్రం వేడుకలను హిందూ, ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వారం రోజులుగా పీరీలను ఊరేగిస్తున్న భక్తులు బుధవారం ముగించారు. చివరి రోజు భక్తులు విచిత్ర వేషధారణలతో ప్రజలను ఆకట్టుకున్నారు. మండల కేంద్రానికి చెందిన బండి కొండయ్య శూర్పనకగా, మేర్గు మల్లేశం లక్ష్మణుడి వేశధారణలతో ఆకట్టుకున్నారు. మూడూ దశాబ్దాలుగా బండి కొండయ్య తనదైన శైలిలో శూర్పనక వేషధారణతో స్థానికులను అలరిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం డప్పు చప్పులతో మండల కేంద్రంలోని వీధుల్లో తిరుగా వందలాది మంది అనుసరించారు. తొలుత బొడ్రాయి నుంచి రాజీవ్ చౌరస్తా, గుడివాడ చౌరస్తా మీదుగా గ్రామపంచాయతీ కార్యాలయం వరకు సాగింది. శూర్పనక వెంట యువతీయువకులు కేరింతలతో వెళ్లారు. మరోవైపు చివరి రోజు పీరీలకు భక్తులు దస్తీలు, కుడుకలు, బెల్లం, కానుకలుగా సమర్పించారు. ఇళ్ల ముందుకు పీరీలు రాగానే మహిళలు నీళ్లారబోసి స్వాగతం పలికారు. చివరి రోజు గౌడ కులస్తులు మట్కీలను చేసి నైవేద్యంగా సమర్పించారు. అల్వా చుట్టు డప్పు చప్పుల్లు, మేళ తాళాలతో తిరుగుతూ ప్రార్థనలు చేశారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో పీరీల ఊరేగింపు బుధవారం ఘనంగా జరిగింది. ఇంటింటికీ భక్తులు పీరీలను తీసుకెళ్లగా ప్రజలు కుడుకలు, బెల్లం సమర్పించారు. కులమతాలకు అతీతంగా ప్రజలు వేడుకలు నిర్వహించారు. చినబోయిన రాజు, మాచర్లోజు బాలకృష్ణ, బాలగాని నితిన్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రజలు మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీరీలను ఊరేగించిన అనంతరం ఆల్వాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి నిమజ్జనం చేశారు. పూడ్చి ఏడు రోజుల పాటు పీరీల సంప్రదాయరీతిలో అలంకరించి గ్రామాల్లో ఊరేగించారు. హిందూ, ముస్లిం బేదం లేకుండా అన్నివర్గాల ప్రజల మతసామరస్యంతో వేడుకలు నిర్వహించారు. ఆలీంపూర్, వీఎస్సార్.నగర్, నాగిరెడ్డిపల్లి, కట్కూర్, కేశిరెడ్డిపల్లి, కొన్నె, పోచన్నపేట, ఇటికాలపల్లి, సాల్వాపూర్, బచ్చన్నపేట తదితర గ్రామాల్లో పీరీలను ఊరేగించి నిజమజ్జనం చేశారు.

జనగామ రూరల్ : పెంబర్తిలో పీరీల ఊరేగింపు

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : లింగాలఘనపురంలో పీరీల పండగను ఘనంగా నిర్వహించారు. సుమారు 300 కుటుంబాలు మసీదులో పీరీలను ప్రతిష్ఠించినప్పటి నుంచి వారం రోజులు ముస్లిం సంప్రదాయరీతిలో ప్రార్థనలు నిర్వహించారు. మహిళలు నుదుట బొట్టు పెట్టుకోకుండా, వాకిట్లో ముగ్గులు వేయకుండా వేడుకలు నిర్వహించారు. పీరీలకు మట్కీలు(నైవేద్యం) సమర్పించాకే కుటుంబ సభ్యులు భోజనం చేస్తారు. బుధవారం అర్ధరాత్రి అనంతరం పీరీలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాల్లో బోయిని మల్లేశం, ఏదునూరి వీరన్న, లింగాల ప్రభాకర్, ఏదునూరి యాదగిరి(లీడర్), ఎడ్ల మహేశ్, తిరుపతి, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : బుధవారం పీరీలను ఊరూరా ఊరేగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో భక్తులు పీరీలకు కుడుకలు, బెల్లం సమర్పించారు. సీతారాంపురంలో మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి-మల్లేశం దంపతులు పీరీలకు దట్టీలు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. దేవరుప్పుల, రామరాజుపల్లి, సింగరాజుపల్లి, చినమడూరు, పెదమడూరు, కోలుకొండ, దాదాసాహెబ్ కాలనీల్లో పీరీల పండుగ నేటితో ముగియనుంది.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండలంలో పీరీల వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారం రోజులపాటు హిందూ, ముస్లింలు గ్రామాల్లో పీరీలను ఊరేగించారు. చివరి రోజు బుధవారం బావుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు విచిత్ర వేషధారణలతో ఆకట్టుకున్నారు.

పాలకుర్తి : శూర్పనక వేషధారణలో బండి కొండయ్యగౌడ్

లింగాలఘనపురం : పీరీలకు జీవగంజి పోస్తున్న భక్తులు

దేవరుప్పుల : కామారెడ్డిగూడెంలో పీరీలను ఊరేగిస్తున్న భక్తులు

మృతుడి కుటుంబానికి పరామర్శ

చిల్పూరు, జూలై 17 : మండలంలోని కొండాపూర్‌కు చెందిన మోతె రాజు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ లోడెం రజితారవీందర్ బుధవారం పరామర్శించారు. 50 కిలోల బియ్యం అందించి చేయూతనందించారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, కొండ రాజయ్య, రాజు, ముత్యాల సంపత్, గుండబోయిన రాజు, వేణు పాల్గొన్నారు.

బియ్యం అందజేస్తున్న రజితారవీందర్, నాయకులు

కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

పాలకుర్తి, జూలై 17: కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తోటకూర గట్టయ్య ఆధ్వర్యంలోబుధవారం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూస సతీశ్, ఉపాధ్యక్షులుగా పూజారి దీపక్, ఎడవెల్లి సోమేశ్వర్, కార్యదర్శిగా ఓరుగంటి నరేశ్, సహాయ కార్యదర్శులుగా గుండు హరీశ్, కొమురెల్లి, కోశాధికారిగా రాణా ప్రతాప్, కార్యవర్గ సభ్యులుగా హరీశ్, నాగరాజు అఖిల్‌ను ఎన్నుకున్నారు. మండల కమిటీ చైర్మన్‌గా గంట రవీందర్‌ను నియమించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుమార్‌గౌడ్, కోశాధికారి ఉప్పలయ్య, కే శ్రీనివాస్, సోమ్మల్లు, అశోక్ పాల్గొన్నారు.

గట్టయ్యను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

గౌడ విద్యార్థులకు నగదు పురస్కారం

జనగామ, జూలై 17 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించాలని నిర్ణయించినట్లు జనగామలోని కౌండిన్య సహకార పరపతి సంఘం అధ్యక్షుడు కుర్రెముల యాదగిరిగౌడ్ తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌడ బంధువుల పిల్లలను ఉన్నత చదువులకు ప్రోత్సహించేలా లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలో 2023-2024లో టెన్త్‌లో ఉత్తీర్ణులైన వారికి నగదు పురస్కారం, ప్రశంసా పత్రంతో అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీలోగా సెల్ నంబర్ 9848262702, అంబటి రాజయ్యగౌడ్ 9346381297, దూడల రమేశ్‌గౌడ్ 9848228317, వగలబోయిన విజయ్‌కుమార్ గౌడ్ 9490855898 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదుచేయించాలని ఆయన కోరారు. సమావేశంలో గౌరవాధ్యక్షుడు కన్నా పరశురాములు , మేకపోతుల ఆంజనేయులు, గూడు రాజబోస్, మాచర్ల ప్రభాకర్, బైరగోని శ్రీనివాస్, బత్తిని చొక్కయ్య, మాచర్ల బాలరాజ్, మడిపల్లి ఐలయ్య, బూడిద సుధాకర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నేత శివకుమార్‌గౌడ్

'పేదలను ఆదుకోవడమే ధ్యేయం'

బచ్చన్నపేట, జూలై 17 : సామాజిక సేవే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన బండారు అజయ్ అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఎంత మందికి సేవ చేశామన్నదే ప్రధానమని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు భద్రయ్య, శ్రీకాంత్, కనకయ్య, పాశికంటి శ్రీశైలం, పసుల రమేశ్, బాలస్వామి, నగేశ్, వెంకటేశ్, అంజయ్య, కరుణాకర్, కుందారపు దశరథ, ఇమ్రాన్ పాల్గొన్నారు.

నర్మెట ఎస్సైగా నైనాల నగేశ్

ఎస్సై నగేశ్

నర్మెట, జూలై 17 : నర్మెట పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నైనాల నగేశ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన కన్నెబోయిన శ్రీకాంత్ యాదవ్‌ను హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా ఉత్తర్వులు జారీ చేశారు. అక్కడ పనిచేస్తున్న నగేశ్‌ను నర్మెటకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నగేశ్ మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌కు బాధితులు తమ సమస్యలపై నేరుగా ఠాణాకు వచ్చి ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. గుట్కా, గంజాయికి దూరంగా ఉండాలని యువతకు ఆయన సూచించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

జనగామ రూరల్, జూలై 17 : మండలంలోని సిద్దెంకికి చెందిన బొడికల పెంటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఇదే గ్రామానికి జంగ వెంకటనర్సింహారెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బొల్ల సిద్ధులు, జంగ నర్సయ్య, బీ ప్రవీణ్ పాల్గొన్నారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

కావ్య (ఫైల్)

రఘునాథపల్లి, జూలై 17: మనస్తాపంతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కూరాకుల లక్ష్మయ్య-రేణుక దంపతుల కుమార్తె కావ్య (24)కు స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండకు చెందిన వ్యక్తితో మూడేళ్ల క్రితం వివాహం చేశారు. కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో కావ్య పుట్టింటికి వచ్చి ఇక్కడే ఉంటున్నది. ఈ క్రమంలో భర్త తీసుకెళ్లడం లేదని మనస్తాపానికి గురైన కావ్య బుధవారం పురుగుల మందు తాగి ఆపస్మారక స్థితికి చేరుకున్నది. స్థానికులు గమనించి బాధితురాలిని జనగామలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

కల్వర్టులోకి దూసుకెళ్లిన బైక్

- దంపతులకు గాయాలు
- ఇంద్రనగర్ వద్ద ఘటన

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 17 : మండల కేంద్రం శివారు ఇంద్రనగర్ వద్ద బైక్ అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెళ్లిన ఘటనలో దంపతులకు గాయాలయ్యాయి. ధర్మసాగర్ మండలం మల్లికుదుర్లకు చెందిన బెల్లెపల్లి రవి, సుజాత దంపతులు బుధవారం హైదరాబాద్ నుంచి మల్లికుదుర్లకు బైక్‌పై వస్తున్నారు. ఇంద్రనగర్ వద్ద బైక్ అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెళ్లడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. బాధితులను చికిత్స కోసం ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బాల్దె సిద్దిలింగం

బాధితులకు బీఆర్ఎస్ శ్రేణుల పరామర్శ

జనగామ రూరల్, జూలై 17 : మండలంలోని పెంబర్తికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొండబోయిన రాజుయాదవ్ తండ్రి రాజయ్య(72) బుధవారం మృతి చెందారు. జనగామ ఏఎంసీ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం సిద్దిలింగం, రైతుబంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ మూల రవిగౌడ్ మృతదేహానికి నివాళులర్పించారు. నాయకులు బంద్రు సత్తయ్య, చినబోయిన రాజు, సంకటి యాదగిరి, మాచర్లోజు బాలకృష్ణ, పాశం రాజిరెడ్డి, బాలగాని నితిన్, మోత్కురీ కిషన్, ఆకుల శ్రవణ్, కుమార్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

బచ్చన్నపేట, జూలై 17 : మండలంలోని కొన్నెలో అనారోగ్యంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బుధవారం పరామర్శించారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా నాయకుడు జంగిటి విద్యానాథ్ అందించిన రూ.5 వేలను మృతుడి కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, నాయకులు నర్సింహచారి, కనకరాజు, ఇస్తారి, సంతోష్‌రెడ్డి, భిక్షపతి, రమేశ్‌రెడ్డి, సందీప్, భద్రి, గుత్తి సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 17 : పదోన్నతుల్లో పోను మిగిలిన ఖాళీల్లో ఎస్జీటీలకు అవకాశం కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర స్టడీ సర్కిల్ సభ్యుడు, జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఖాళీల్లో మూడో కేటగిరి ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించి భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డీఏలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.